హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగనన్న

పెద్దపంజాణి: ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అన్ని వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపీ ఎస్.రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. మండలంలోని అమ్మరాజుపల్లి సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రజలు పొందిన పథకాల లబ్ధిని వివరిస్తూ రూపొందించిన బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. చంద్రబాబు మోసం చేసిన తీరు, ప్రస్తుతం సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలనను వివరించారు. చంద్రబాబు తన హయాంలో ఎందుకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ప్రశ్నించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోమారు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుష్మకీర్తి, వైస్ ఎంపీపీ ఆంజమ్మ, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, సర్పంచ్‌లు శారద, స్వర్ణలత, ఎంపీటీసీ వెంకటరత్నమ్మ, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు అమరనాథరెడ్డి, రాజారెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి

కుప్పం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. ఆయన గురువారం రాత్రి 7 గంటలకు కుప్పం మండలం దాసేగౌనూరులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ అశ్విని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, నాయకులు రమేష్, మురుగేష్, నగేష్, మురళి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

పుంగనూరు: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి కొనియాడారు. ఆయన గురువారం పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డితో కలసి మంగళంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, రామమోహన్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ తెలిపారు. ఆయన గురువారం సంగనపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. ఆయన మాట్లాడుతూ సంగనపల్లె పంచాయతీలో రూ.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రముఖ్య పుణ్యక్షేత్రం మల్లప్పకొండ, పాఠశాలలు, సీసీ రోడ్లు, మురుగు కాలువలను అభివృద్ధి చేసినట్టు చెప్పారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ రామక్రిష్ణ, సర్పంచ్‌లు రామమూర్తి, అమరనాథ్, ఎంపీటీసీ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




పెద్దపంజాణి: మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప, పక్కన ఎమ్మెల్యే వెంకటేగౌడ, గుడుపల్లె: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్

అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇద్దాం

చౌడేపల్లె: కులమతాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇద్దామని ఎంపీపీ రామమూర్తి కోరారు. కాటిపేరి సచివాలయం వద్ద గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంజిబాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మతో కలిసి పార్టీజెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ బోర్డును ప్రారంభించారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, సర్పంచ్ సరితారెడ్డి, ఎంపీటీసీలు శ్రీరాములు, నేతలు సుధాకర్‌రెడ్డి, రాజప్ప, చంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

పులిచెర్ల(కల్లూరు): ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి తెలిపారు. ఎల్లంకివారిపల్లె సచివాలయంలో గురువారం ఏపీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుంచి ప్రజలు పొందిన లబ్ధిని వివరిస్తూ ముద్రించిన బుక్‌లెట్ అందజేశారు. పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందర రెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు సైపుల్లా, వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, గోవిందరెడ్డి, రాజమూర్తి, ఆనంద, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కుప్పం రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నే రావాలి

సోమల: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవసరంతో ఎంతో ఉందని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు తెలిపారు. ఆవులపల్లెలో గురువారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర, సర్పంచ్ కోదండరాజు, ఎంపీటీసీ అపరాజిత, నేతలు బాబు రెడ్డి, శ్రీరాములు, మల్లప్ప పాల్గొన్నారు.

చేసిన మేలును గుర్తించండి

రొంపిచెర్ల: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును గుర్తించి వచ్చే ఎన్నికల్లో మరొకసారి ఆదరించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఆయన గురువారం చిచ్చిలివారిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి 98 శాతం హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ అరుణమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదనమోహన్‌రెడ్డి, నాయకులు బాలాజీ, రమణా రెడ్డి, కోటా వెంకటరమణ, కరీముల్లా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

సదుం: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ యల్లప్ప తెలిపారు. ఆయన గురువారం నడిగడ్డ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా, కరపత్రాలను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అమరావతి, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పుత్రాజు, భాస్కర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, వెంకటస్వామి, ఆనందరెడ్డి పాల్గొన్నారు.



పలమనేరు: ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

మేలు చేసి ఉంటేనే ఓటు వేయండి

వి.కోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును చూసి ఓటు వేయాలని ఎంపీపీ యువరాజు సూచించారు. తోటకనుమ పంచాయతీ సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్, ఎంపీటీసీ అరుణాచలం, సచివాలయ కన్వీనర్ కిషోర్‌రెడ్డి, ఎంపీడీవో మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం జగనన్న లక్ష్యం

బైరెడ్డిపల్లె: రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమం అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప తెలిపారు. మండలంలోని ధర్మపురి సచివాలయ పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జెండా ఎగురవేశారు. ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు, మండల కన్వీనర్ కార్తీక్, సర్పంచులు వెంకటేష్, బాలక్రిష్ణగాడు, ఎంపీటీసీ నాగరాజు, నేతలు తబ్రాజ్, షాకీర్, రోషేష్‌గాడు, రాము పాల్గొన్నారు.



చౌడేపల్లె: కాటిపేరిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పుంగనూరు : మంగళంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి



పులిచెర్ల: ఎల్లంకివారిపల్లెలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ, కన్వీనర్



వి.కోట: మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

టీడీపీ, వైఎస్సార్ సీపీ పాలన మధ్య తేడాను గుర్తించండి

పలమనేరు: నాటి టీడీపీ పాలన, నేటి వైఎస్సార్ సీపీ పాలనకు మధ్యనున్న తేడాను గుర్తించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. ఆయన గురువారం మొరం పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం చేపట్టారు. పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మొరం పంచాయతీ ప్రజలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.25.80 కోట్ల లబ్ధిపొందారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ మల్లిక, వైస్ ఎంపీపీ గజేంద్ర, నాయకులు యాదమరి రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు.






సోమల: ఆవులపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గంగాధరం, రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, సదుం: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు, మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

క్లుప్తంగా

రేపు మండల సర్వసభ్య సమావేశం

రామకుప్పం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శివ శంకర్ తెలిపారు. గృహ నిర్మాణం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించి మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

చోరీ కేసులో నిందితుడికి ఎనిమిది నెలల జైలు శిక్ష

పుంగనూరు: చోరీ కేసుల్లో నిందితుడు రామచంద్రప్ప అలియాస్ రామాచారికి 8 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి సిందు గురువారం తీర్పు చెప్పారు. పుంగనూరు పట్టణంలోని రెండు ఇళ్లలో నిందితుడు రామచంద్రప్ప చోరీకి పాల్పడ్డాడు. దీనిపై అప్పటి ఎస్‌ఐ మోహన్‌కుమార్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి సిందు నిందితుడికి 8 నెలల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించారు. ఏపీపీ రామకృష్ణ కేసును వాదించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: మండలంలోని కమ్మనపల్లె గురుకుల పాఠశాలను గురువారం ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. నాడు–నేడు పనుల నాణ్యత, విద్యార్థులకు అందించే భోజనంపై ఆరా తీశారు. తాజా కూరగాయలు కొనుగోలు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ శోభ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రామకుప్పం: మండలంలోని బల్ల గ్రామానికి చెందిన సుబ్రమణ్యం కుమార్తె రాధ వివాహానికి చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని స్థానిక సర్పంచ్ విజయ్ ద్వారా అందజేశారు. అదేవిధంగా పెద్దకురబలపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గెండప్ప, పెద్దతండాకు చెందిన సక్రియమ్మ మృతిచెందారు. మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున భరత్ సతీమణి దుర్గ అందజేశారు. కార్యక్రమంలో నేతలు భాస్కర్‌నాయక్, రవినాయక్, మునిరత్నం పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

రామకుప్పం: కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషను ఆవరణలో వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

బైక్‌పై వచ్చి చోరీకి యత్నం

సదుం: బైక్‌పై వచ్చిన ముగ్గురు యువకులు రూ.5 వేలు చోరీ చేసేందుకు ప్రయత్నించారు. ఈ సంఘటన మండలంలో గురువారం జరిగింది. కొర్లకుంటవారిపల్లెకు చెందిన జయరామయ్య సొంత పనుల నిమిత్తం సదుం వచ్చాడు. ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చారు. అతనితో మాట్లాడుతున్నట్టు నటిస్తూ జేబులో ఉన్న రూ.5 వేలను చోరీ చేసేందుకు ప్రయత్నించారు. అతను వారిని పట్టుకునేలోపు ఇద్దరు పారిపోయారు. ఒక వ్యక్తిని పట్టుకుని విచారించగా కలికిరికి చెందిన రాయత్ అలీగా తేలింది. పారిపోయిన వ్యక్తులు ఆరీఫ్, మహమ్మద్‌గా గుర్తించారు. బండిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ మారుతి చెప్పారు.

ఆరుతడి పంటలకు ప్రాధాన్యం



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సదుం: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సహాయ వ్యవసాయ సంచాలకుడు(రైతు శిక్షణ కేంద్రం, చిత్తూరు) శివశంకర్ తెలిపారు. మండలంలోని బూరగమంద ఆర్‌బీకే పరిధిలోని రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ, పెసలు, ఉద్దులు, అలసందలు, ఉలవలు, కొర్రలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే(కలికిరి) శాస్త్రవేత్త సోమశేఖర్, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ మల్లికార్జున పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్

పలమనేరు: మండలంలోని మండీపేట కోటూరుకు చెందిన విజయకుమార్(30)ని గురువారం ఓ కేసులో నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌పై చిత్తూరు రోడ్డులో అరెస్ట్ చేసినట్టు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా జడ్జి 15 రోజులు రిమాండ్ విధించినట్టు పేర్కొన్నారు. నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఉన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.

యల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో మంత్రి పెద్దిరెడ్డి



ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: మండలంలోని జాండ్లవారిపల్లెలో నూతనంగా నిర్మించిన చీనేపల్లె యల్లమ్మ ఆలయంలో గురువారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇందులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సర్పంచ్ దేవులపల్లె నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, సింగిల్‌విండో చైర్మన్ హరినాథరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నూలు రెడ్డెప్ప, ప్రేమానందం, మునస్వామి నాయుడు, అమరనాథరెడ్డి, హరికృష్ణారెడ్డి, శ్రీనాథనాయుడు, బాబు, అన్సర్‌బాషా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన ఉండాలి

పలమనేరు: బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారులు అజయ్‌కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం తెలిపారు. వారు గురువారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించారు. పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎంఈవో లీలారాణి, హెచ్‌ఎం లత తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ వరుణ్‌భరత్‌కు సత్కారం

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ఎస్.వరుణ్ భరత్‌ను గురువారం హెచ్‌ఎం నాగరాజురెడ్డి సత్కరించారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తాగునీటి సమస్య ఉండడంతో సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్, ఉపాధ్యాయులు దేవదానం, రామచంద్ర, మురళి, రాజేంద్ర, సుధాకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లె సర్పంచ్ వరుణ్‌భరత్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గురుకుల పాఠశాల నిర్మాణానికి భూమి పూజ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మతుకువారిపల్లె బస్టాప్ దగ్గర నిర్మిస్తున్న బాలికల గురుకుల పాఠశాల భవనానికి గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు భూమి పూజ చేశారు. రూ.3 కోట్లతో పాఠశాల భవనం, ప్రహరీగోడ నిర్మిస్తున్నారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, తహసీల్దారు శేషగిరిరావు, పీఆర్ డీఈ మురళి, సర్పంచ్‌లు ప్రతాప్‌రెడ్డి, నటరాజ, నాయకులు చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, సురేంద్రరెడ్డి, రమణ, దేవేంద్రరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న నాయకులు, అర్చకులు

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

పుంగనూరు: మండలంలోని చంద్రమాకులపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం సీఐ రాఘవరెడ్డి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో, చోరీలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ తమ పరిసరాలలో కొత్తవారు సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికలపై లైంగిక దాడులకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్రమణారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జయారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



పలమనేరు: పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపికైన చాముండేశ్వరి, వైస్ చైర్మన్లు గుల్జార్, రవి గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ మండీ సుధా, రాజేష్ ఉన్నారు.

ఓటు హక్కును బాధ్యతగా భావించాలి



ఆర్‌డీవోను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

పలమనేరు: 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును బాధ్యతగా భావించాలని పలమనేరు ఆర్‌డీవో మనోజ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం స్థానిక మధు కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమైన ఆయుధమన్నారు. అనంతరం ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి రెడ్డి ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ కుప్పుస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే కుప్పం అభివృద్ధి

రామకుప్పం: వైఎస్సార్ సీపీతోనే కుప్పం అభివృద్ధి సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ తెలిపారు. ఆమె గురువారం వీర్నమల పంచాయతీ పోడుచేను, నల్లరాళ్లచేను, నీలిచేను గ్రామాల్లో జగనన్నతో జనం– భరతన్నతో మనం కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా కుప్పం అభివృద్ధికి తన భర్త, ఎమ్మెల్సీ భరత్ అహర్నిశలు చేస్తున్న కృషిని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్న భరత్‌కు ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళలకు చీర, పసుపు, కుంకుమ అందజేసి వైఎస్సార్ సీపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, కుప్పం ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ లలిత, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మోహన్‌నాయక్, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నేతలు మునెమ్మ, పడవాటి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న దుర్గ

గుండెపోటుతో వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి



గోవిందన్(ఫైల్)

గుడుపల్లె: మండలంలోని సోడిగానిపల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ఎంఎం గోవిందన్(42) గురువారం గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన సంగనపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. ఉన్నట్టుండి కింద పడిపోయారు. స్థానికులు ఆయనను కుప్పంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన మృతిచెందారు. ఆయన సర్పంచ్‌గా, కుప్పం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పనిచేశారు. ఆయనకు వైఎస్సార్ సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, దుర్గ, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి తదతరులు నివాళులర్పించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పుంగనూరు: దళితుల శ్మశానవాటికలకు స్థలాన్ని కేటాయించడంతోపాటు వాటి అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ దళిత నేతలు ఎం.శంకరప్ప, రాజు, కృష్ణప్ప ఆధ్వర్యంలో గురువారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శంకరప్ప మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని దళితులకు అన్ని విధాలా అండగా ఉందన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దళితుల శ్మశానవాటికలకు కంచె వేసి మౌలిక వసతులు కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో గంగాధరం, గంగప్ప, వెంకట్రమణ, రామ్మూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దళిత నేతలు శంకరప్ప, రాజు తదితరులు

గ్రంథాలయాలకు పూర్వ వైభవం తేవాలి

పలమనేరు: గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల తెలిపారు. ఆమె గురువారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అనేక పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. వాటిని చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధుబాల